# మార్గశిర లక్ష్మివారపు నోము

పూర్వకాలములో ఒక పల్లె టూరినందు ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతనికి మొదటి భార్యకొక కూతురు గుణవతి వుండేది. ఆమె ప్రతి రోజు మట్టితో లక్ష్మి దేవి బొమ్మను చేసి ఆడుకుంటూ వుండేది. సవతి తల్లి ఆమెకు తన బిడ్డనెత్తు కునిఆడించుటకు బెల్లం ముక్క పెడుతూ వుండేది. ఆ బెల్లపు ముక్కను తన లక్ష్మి దేవి బొమ్మకు నైవేద్యం పెట్టి పూజా ఆటను ఆడుకుంటుండేది.

కొంత కాలానికి ఆ బాలికకు యుక్త వయస్సు వచ్చింది. తల్లిదండ్రులు ఆమెకు వివాహము చేసారు. ఆమె అత్తవారింటికి వెడుతూ తనతో తన బొమ్మను (లక్ష్మి దేవి) కూడా తీసుకెళ్ళింది. ఆ ఇంటి సిరి కూడా ఆమె వెంటనే తరలి పోయింది. అందువల్ల ఆమె పుట్టింటి వారికి దారిద్ర్యము అత్తింటి వారికి సిరి సంపదలు కలిగాయి. పుట్టింటివారు దారిద్రముతో బాధపడుతున్నారని తెలుసుకున్నది. తన సవతి తమ్ముని పిలిపించి ఒక చేతి కర్రను దొలిచి అందులో నాణెములు పోసి దానిని తన తమ్ముడికి ఇచ్చి పంపించింది. స్వగ్రామమునకు వస్తూ మార్గ మధ్యలో కాల కృత్యాలు తీర్చుకోవడానికి చెరువు గట్టు న ఆగాడు. చేతనున్న కర్రను అక్కడగల చెట్టు కు వుంచి తిరిగి వచ్చి చూసేసరికి ఆ కర్ర కనబడలేదు. మార్గస్తు లెవరోతీసుకు వెళ్ళి పోయారు. అతడు ఉత్త చేతులతో ఇంటికి వెళ్ళి పోయాడు.

మరికొంత కాలానికి వాళ్ళ పరిస్థితిలోఏ మార్పులేకుండా దారిద్రము బాదపడుతూనే వున్నారని తెసుకున్నది. తమ్ముడిని పిలిపించి చెప్పులలో వరహాలు పోయించి కుట్టించిదానిని తన తమ్మునకు ఇచ్చి సాగనంపింది. మార్గ మధ్యలో గల చెరువు దగ్గర దాహము తీర్చుకోనుటకై చెప్పులను గట్టు న విడిచి నీళ్ళు త్రాగి వచ్చి చూడగా అవి లేవు. వాటిని ఒక కుక్క నోట కరుచుకు పోయింది. మరికొంత కాలానికి తమ్ముడిని పిలిచి కుటుంబ పరిస్థితిఅడిగి తెలుసుకుంది. బాగా ఆలోచించి ఒక గుమ్మదికాయలో వరహాలు పోయించి ముచ్చిక బిగించి దానిని తమ్ముడికి ఇచ్చి, ఇంటికి తీసుకువెళ్ళి తన తల్లికి ఇవ్వమని చెప్పింది. మార్గ మధ్యలో ఒక బావిదగ్గర అన్నం తినడానికి ఆగి గుమ్మడికాయను గట్టు నపెట్టి భోజనము చేయుచుండగా ఒక బాటసారి గుమాదికాయను పట్టు కెల్లా డు

sakalapoojalu

మరికొంత కాలానికి ఆమె పుట్టింటికివచ్చింది. వారి పరిస్థితిదుర్భరంగా వుండటం చూసి ఎంతగానో బాధ పాడించి. వారికి సహాయ పడవలెనని యెంత ప్రయత్నిచిన ప్రయోజనం లేకపోవడం వలన ఏం చెయ్యాలో తెలియక తీవ్రంగా ఆలోచించి, లక్ష్మి దేవి నోము నోమిస్తే వీరి దారిద్రము తీరుతుందని నిర్ణయించుకుంది. తన తల్లిదండ్రులతో లక్ష్మి వారప్ నోము నోమించడానికి తన ఇంటికి తీసుకు వెళ్ళింది.

మార్గశిర లక్ష్మి వారము వచ్చింది అమ్మా! లక్ష్మి నోము నోచుకున్నా మునువ్వు ఎంగిలి పడవద్దని తన తల్లికి చెప్పింది. ఆమె పిల్లకు చద్ది పెడుతూ అలవాటు ప్రకారము తన నోట ఒక ముద్దా వేసుకుంది. రెండవ లక్ష్మి వారము వచ్చింది తల్లిని నిష్టగా నోము నోచుకోవాలి, నోట ఏమి వేసుకోవద్దని హెచ్చరించింది . ఆమె పిల్లలకు తల స్నానం చేయిస్తూ గిన్నెలో మిగిలిన నూనెను తలకు రాసుకున్నది. రెండవ వారము కూడా వృధా చేసినందుకు కూతురు ఎంతో విచారించింది. మూడవ లక్ష్మి వారము వచ్చింది. ఇప్పుడైనా జాగ్రత్తగా నిష్టగా ఉండమని తల్లికి చెప్పింది. ఆమె పిల్లలకు తలదువ్వుతూ తానూ తలదువ్వుకుంది. మూడవ లక్ష్మి వారము కూడా నోచుకోవడము జరగా లేదు. నాలుగవ లక్ష్మి వారము నియమ నిష్టలతో వుంచి నోము నోయించాలని నిర్ణయించుకుంది. అందుకుగాను ఆమెను ఒక గోతిలో కూర్చుండబెట్టి పైన తలుపు మూట పెట్టింది పిల్లలు అరటి పండ్లను తింటూ తొక్కలను ఆగోతిలో పడవేసింది. తల్లి వాటిలో ఒక తొక్కను తిన్నది. అందుకా కూతురు ఎంతగానో బాధపడింది. అయిదవ లక్ష్మి వారము వచ్చింది. ఎలాగైనా తన తల్లిచేత నోము నోయించాలని ఆమె చీర చెంగును తన చీర చెంగుకు కట్టు కుని వివిధమైన నియమ భంగం కలుగకుండా జాగ్రత్త పదినిది.

తనతో పాటు తన తల్లిని కూడా లక్ష్మి వారపు నోము నోయించింది. నైవేద్యముగా పెట్టిన పూర్ణము కుడుములలో తానూ పెట్టినవాటిని లక్ష్మి దేవి స్వీకరించి తన తల్లికి పెట్టినవాటిని స్వీకరించలేదు. ఏమిటి తల్లి ఎందువల్ల నాతల్లి పెట్టిననైవేద్యమును స్వీకరించలేదు, కారణమేమిటి అని ప్రశ్నించింది. అందుకా లక్ష్మి దేవి! నీవు పసితనమునందు నన్ను పూజిస్తు న్న కాలములో ఒకనాడు ణీ సవతి తల్లి చీపురుతో నిన్ను కొట్టింది ఆ కారణంగా నేను నైవేద్యమును స్వీకరించలేదు అని చెప్పింది. అమ్మ ణా తల్లి చేసిన తప్పులను క్షమించి ఆమె పెట్టిననైవేద్యమును స్వీకరించి ఆమెను అనుగ్రహించు అని వేడుకుంది. లక్ష్మి దేవి ప్రసన్నురాలై ఆమె కోరికెను మన్నించింది. తదుపరి సంవత్సరము తనతోపాటు తన సవతి తల్లి చేత నోమును నాలుగు వారాలు సక్రమముగా భక్తితో శ్రద్దగా చేయించింది. పులగం పరమాన్నాన్ని కుడుములను నైవేద్యముగా పెడుతూ ఆఖరు వారమైన పుష్యమాసం మొదటి లక్ష్మి వారం పూర్ణ కుడుములు నైవేద్యం పెట్టి పూజలు అందించారు . అందువల్ల అమ్మ వారి కరుణను ఆర్జించుకోగలిగారు . దారిద్రము తొలగిపోయింది.

sakalapoojalu

**ఉద్యాపన:** మార్గశిర మాసమునుండి పుష్యమాసమువరకు అయిదు లక్ష్మి వారములు ఈ నోమును నోచుకోవలెను. కుడుములు లక్ష్మి దేవికి నైవేద్యము పెట్టాలి వ్రతం అనంతరము కథను చెప్పుకోవాలి. అయిదు వారముల అనంతరము సవగాయ పిండి వంటలతో ముత్తైదువులకు భోజనము పెట్టాలి కనీసం వారిలో అయిదుగురికైనా దక్షిణ తాంబూలాలు రవికల గుడ్డలిచ్చి వారికి దండ ప్రమాణములు చేసి వారి ఆశీర్వాదములు పొందాలి.

sakalapoojalu